విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, డిసెంబర్ 2024

తరగతి గదులు ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగు పేటలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఉపాధ్యాయులకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత యాపుల భారం తగ్గించడం జరిగిందని ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని పేర్కొన్నారు. పాఠశాల కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్ త్రాగునీటి సమస్యను మంత్రి దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఉపాధ్యాయులకు తెలపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి స్వరూప, పంచాయతీరాజ్ డిజి నాగ శ్రీనివాసులు, ఏఈ వెంకటరమణ ,ఎంపీడీవో వెంకటరమణ, ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా వాణిజ్య వి బాగా చైర్మన్ టంగుటూరి సీనయ్య , రాయలసీమ సలం, ఉపాధ్యాయులు నాగరాజు, సత్య ప్రకాష్, మాధవ స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా ప్రజల సమస్యలు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పి ఆది రాజ్ సింగ్ రాణా,జేసీ విష్ణుచరణ్‌ల దృష్టికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు.బుధవారం సాయంత్రం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయానికి వచ్చిన ప్రజలు, కొందరు భాధితులు, రైతుల సమస్యలు తెలుసుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజల సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నంద్యాల ఎంపీ ఆఫీసుకు వచ్చిన ప్రజల సమస్యలు అధికారులకు విన్నవించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు 27 చిరు వ్యాపార కుటుంబాలకు భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పి ఆదిరాజ్ సింగ్ రాణాకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తగ్గిన నాపరాయి సరఫరా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నాపరాయిపై కన్సిడరేషన్ ఫీజును వసూలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంసిద్ధం కావడంతో నాపరాయి సరఫరా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. మండల

పరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామ సమీపంలో జిల్లా సరిహద్దులో ఉన్న రాయల్టీ చెక్‌పోస్ట్ వద్ద నిర్మానుషంగా మారింది. నిత్యం నాపరాల లోడుతో ట్రాక్టర్లు లారీలతో కళకళలాడే రాయల్టీ చెక్‌పోస్ట్ బోసిపోతున్నది. నాపరాయిపై ఇప్పటికే చెల్లిస్తున్న రాయల్టీ బిల్లుతోపాటు ఈనెల 16 నుండి కన్సిడరేషన్ ఫీజును వసూలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాయల్టీ బిల్ లోనే కన్సిడరేషన్ ఫీజు రావడంతో నాపరాయిపై పన్ను రెండింతలు అయింది. 2021 వ సంవత్సరం నుండి నాపరాతి గనుల పనులను చేపట్టి నిర్వహిస్తున్న యజమానులకు కన్సిడరేషన్ ఫీజు వసూలు చేయాలని ఆదేశాలు రావడంతో ఒక్కొక్క గని యజమానిపై రు 15 లక్షల నుండి 70 లక్షల వరకు భారం పడనున్నది. దీంతో నాపరాల సరఫరా నిలిచిపోయి ఉపాధిపై ప్రభావం చూపనున్నది.

దేశాల మధ్య దౌత్య సంబంధం బలోపేతం చేద్దాం

లోక్ సభలో స్పీకర్‌తో పాటు చర్చల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతదేశం - అర్మేనియా దేశాల మధ్య దౌత్య సంబంధం బలోపేతం కోసం కృషి చేద్దామని, భారత్-అర్మేనియా దేశాల మధ్య చర్చల్లో లోక్ సభ స్పీకర్ తో పాల్గొనడం సంతోషంగా ఉందని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం ప్రకాష్ బిర్లా అధ్యక్షతన భారతదేశం- అర్మేనియా మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో హాజరయ్యే అవకాశం నాకు లభించిందని బైరెడ్డి శబరి చెప్పారు.దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం,వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం,పరస్పర వృద్ధి, అభివృద్ధికి అవకాశాలను అన్వేషించడంపై చర్చలు దృష్టి సారించాయని,ప్రపంచం, ప్రాంతీయ సమస్యలపై భాగస్వామ్య విలువలు,సహకా రానికి నిబద్ధతను నొక్కిచెబుతూ,సంభాషణను పెంపొందిం చడానికి , ఆలోచనలను మార్పిడి చేయడానికి, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఈ సమావేశం వేదికగా పనిచేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పద్మావతి నగర్

లో ఉన్న అలెన్ సోలి బట్టల షాపు నుండి పద్మావతి నగర్ ఆర్చి వరకు ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు.మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మున్సి పాలిటీ సాధారణ నిధుల నుండి రోడ్డును వేయడం జరుగు తుందని, నంద్యాలలో గుంతలు లేని రోడ్లను నిర్మించడమే ధ్యేయమని మంత్రి ఫరూక్ తెలిపారు. నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి గ్రామంలోని చాగలమ్మ గుడి వద్ద నివాసమున్న వారు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ భాష,నాలుగో ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజులు తెలిపారు కాలనీవాసులు తమకు విద్యుత్ సరఫరా లేదంటూ టీడీపీ నాయకులకు తెలియజేయడంతో బుధవారం కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 కుటుంబాలు తమకు విద్యుత్ లేదంటూ అంధకారంలో ఉన్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లి స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలంసా గారి హనీఫ్,నర్సిరెడ్డి, జల్సా గౌస్,బారిక్‌చామల్ హుస్సేన్సా, గఫార్, రాజేష్ ,జిలేబి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా ధ్వంసం

విశాలాంధ్ర - నందికొట్కూరు : నాటు సారా తయారీకి సిద్ధం చేసినటువంటి 20 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేయడం జరిగిందనీ బుధవారం ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు విలేకరులకు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనలతో నందికొట్కూరు నిలిషికారి పేటలో అకస్మికంగా జరిపిన దాడులలో నాటుసారా అమ్ముతున్న, షికారి దుర్గ వద్ద 29, 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 500 లీటర్ల బెల్లము ఊట, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. ఈ దాడులలో ఎస్.ఐ జఫ్రూల్లా, హెడ్ కానిస్టేబుళ్లు కుమారి, శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని రహదారులపై కూరగాయల వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు రహదారులపై ఎటువంటి అమ్మకాలు చేపట్టరాదని మేజర్ గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో బేతంచెర్ల సర్కిల్ నుండి జిఎం టాకీస్ వరకు గల రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారిపై కురుగాయలు అమ్మేవారిని, తోపుడు బండ్ల వారలను ఆటోలు నిలుపువారిని తమకి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని హెచ్చరించారు.నిబంధనలు పాటించిన వారిపై జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రహదారిపై చెత్త వేయరాదని ప్రజలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపు తనిఖీ

విశాలాంధ్ర - వెలుగోడు : మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి బుధవారం వెలుగోడు పట్టణంలో ఉన్న సచివాలయ ములను సందర్శించి సచివాలయ సిబ్బంది యొక్క బయోమెట్రిక్ హాజరును ఇతర రికార్డులను తనిఖీ చేశారు. అలాగే ఎం.ఎస్.ఎం.ఈ సర్వేను, ఎస్పీ సీఐ సర్వేను, మిస్సింగ్ ఎంప్లాయిస్/ మిస్సింగ్ సిటిజెన్ డేటా సర్వేలను పర్యవేక్షించారు. జీరో నుండి ఆరు సంవత్సరములు వయసు కలిగిన పిల్లలకు కొత్త ఆధార్ ఎన్రోల్మెంట్‌లో భాగంగా అంగన్వాడి సెంటర్‌లో జరుగుచున్న ప్రత్యేక ఆధార్ క్యాంపును కూడా తనిఖీ చేశారు. రెండవ విడత ఎల్ఎస్డిజి శిక్షణ కార్యక్రమంలో కూడా ఎంపిడిఓ పాల్గొని ప్రసంగించారు.

వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-డోన్ రూరల్: రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం పాతపేటలోని రామాలయంలో తహశీల్దార్ నాగమణి ప్రజల నుంచి భూ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తహశీల్దార్ నాగమణి తెలిపారు. అంతేకాకుండ పలు భూ విషయాలపై చిన్న చిన్న విషయాలను అక్కడికక్కడే సంబంధిత అధికారులుతో కలసి చర్చించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్రికే హరికిషన్, వీఆర్వోలు రామకృష్ణ రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థనే కీలకం

విశాలాంధ్ర-పాణ్యం : దేశాభివృద్ధికి విద్యావ్యవస్థ కీలకమని రాజమండ్రి స్పెషల్ జుడీషియల్ మెజి స్ట్రేట్ డాక్టర్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రిటీ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారత సంస్కృతి ఎంతో గొప్పదన్నారు. ప్రపంచానికి విలువైన మేధావులను సాంకేతిక శాస్త్రవేత్తలను అందించిన ఘనత భారతదేశంలో ఉందన్నారు. మాతృభాషను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు.పురాతన ఆలయాల లోని శిల్పకళ నైపుణ్యం ప్రపంచంలో మరి ఎక్కడ లేదన్నారు. భారతీయ ఆలయాల సాంకేతిక నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అధ్యయనాలు

జరిగాయన్నారు. నేటి విద్యార్థుల విద్యార్థులు ఆచార్యుల ద్వారా సరైన విజ్ఞానాన్ని పొంద లేకపోతున్నారని అభిప్రా యపడ్డారు. విద్యార్థులు తమ మీద సంపత్తిని మెరుగుపరుచుకోవాలన్నారు. దేశాన్ని గౌరవించిన వాడు తల్లితో పాటు సమాజంతో గౌరవించబడతాడు అన్నారు.నేటి విద్యార్థులు తమ తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని చదువుపై దృష్టి సారించాలన్నారు. పరిచయం లేని వ్యక్తుల మాటలను నమ్మివెల్లరాదన్నారు. మానవ శరీరంలోని అవయవాలతో వ్యాపారం చేసే ముఠాలు ఉన్నాయని విద్యార్థులు జాగ్ర త్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డాక్టర్ సోఫియా ప్రియదర్శిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిటిసి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో సూచించిన అజెండా అంశాలకు, తీసుకున్న చర్యల నివేదికలు సంతృప్తికరంగా లేవని కలెక్టర్ స్పష్టం చేస్తూ వచ్చే సమావేశానికి పూర్తిస్థాయి చర్యలు తీసుకొని ఖచ్చితమైన భద్రతా ప్రమాణాల ఏర్పాట్లు చేసినట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలో గుర్తించిన 23 బ్లాక్ స్పాట్లలో ఎలాంటి చర్యలు చేపట్టారని కలెక్టర్ ఆరా తీశారు. శాంతిరాం మెడికల్ కాలేజీ, చాబోలు, కుందు బ్రిడ్జి, బొగ్గులైన్

తదితర బ్లాక్ స్పాట్లలో అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, ఎలిమినేషన్, గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ తదితర పనులు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మల సత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.4 కిలోమీటర్ల రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ చే క్లియర్ ఉన్నచోట వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్ బిఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఇక నుంచి నెలకోసారి సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సమావేశంలో గత సమీక్షలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో వేగవంతంగా అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ప్రధాన రహదారిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించడంతో పాటు స్పీడ్ బ్రేకర్ల ముందు, వెనుక భాగాల్లో పెయింటింగ్ వేయాలన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు డిఎస్పీలు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపుపై ఆర్డీఓలతో సమన్వయం చేసుకొని నివేదికలు ఇవ్వాలన్నారు.

వ్యవసాయాంత్రీకరణతోనే లాభసాటి వ్యవసాయం

- కిసాన్ మేళాను ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి
- భవిష్యత్తులో వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం పెరుగుతుందన్న మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మారుతున్న కాలానికనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంట సాగులో నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదానంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా మైదానంలో నిర్వహించిన "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని మంత్రులు, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏడిఆర్ ఆర్ డా.ఎం జాన్సన్, ఆచార్య ఎన్ జి రంగా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మి దేవి, బోర్డు మాజీ సభ్యులు భగీరథచౌదరి,వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక దిగులు సాధించాలని ఆకాంక్షించారు. తూర్పు ప్రాంతంలో ఎన్నో కాలువలు ఉన్నాయని మన ప్రాంతంలో కేసీ కెనాల్ మాత్రమే ఉండేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఎస్ఆర్బిసి, తెలుగుగంగ, బానకకచర్ల తదితర సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందించి సస్య శ్యామలం చేశారన్నారు. జిల్లాలో రైతుల కోసం ఏర్పాటు చేసిన ఆగ్రో, షుగర్ ఫ్యాక్టరీలు అంతరించి ఉపాధి లేకుండా చేశాయన్నారు. గతంలో ఐదు లక్షల ఎకరాలు పత్తి పండించే రైతులు నేడు లక్ష ఎకరాలకు పరిమితమై ఉన్నారని ఇందుకు గల కారణాలను అన్వేషించాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్న, నిత్యం పొలాల్లో ఉండే రైతన్నలకు తాము కొత్తగా వ్యవసాయంలో మెళుకువలు చెప్పే పరిస్థితి ఉత్పన్నం కాదన్నారు. తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని, చిన్నతనంలో మా తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సాయపడే వాళ్లమన్నారు. నేడు కాలం మారిందని అందుకనుగుణంగా, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంటల సాగులో సరికొత్త విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి చూసి రైతులు కూడా నూతన వ్యవసాయ విధానాలకు అలవాటు పడాలన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించే శనగ, కొర్రలు, ప్రొద్దు తిరుగుడు, మొక్క జొన్న వంటి నూతన వంగడాలను ఆవిష్కరిస్తున్నారని వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. సాంకేతికతను, నూతన వంగడాలను ఉపయోగించి, వ్యవసాయంలో మెరుగైన పలితాలు సాధించవచ్చన్నారు. ఇప్పటికైనా రైతులు తమ ఆలోచన విధానం మార్చుకోవడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడులు సాధించే విధంగా ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సదస్సు ద్వారా వ్యవసాయ రంగంలో రానున్న రోజుల్లో డ్రోన్‌ల వినియోగం మరింత పెరగనుందన్నారు. డ్రోన్ ల ద్వారా స్ప్రే చేయడం వంటివి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రైతు కార్మికులు,రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతు బిడ్డగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, జిల్లాలో 5.9 లక్షల ఎకరాలు సాగునీటి కాలువల కింద సాగవుతున్నాయని, రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ఎరువులు మోతాదుకు మించి వినియోగించడం వల్ల భూములు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. అంతకుముందు కిసాన్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను, ఏర్పాటు చేసిన స్టాళ్లను సైతం మంత్రులు, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించి తీసుకొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు భళా అనిపించాయి. అనంతరం వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల కోసం కృషి చేసిన శాస్త్రవేత్తలు, పరిశోధకులకు మంత్రుల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.

స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

విశాలాంధ్ర - పాములపాడు : గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పనిచేయాలని యంపీడివో చంద్రశేఖర్ తెలిపారు. గ్రామాల్లో సాంఘిక శాస్త్రాభివృద్ధి సాధించే లక్ష్యాలపై రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో సచివాలయ సిబ్బందికి శిక్షణను ఇచ్చారు. ట్రైనింగ్ మేనేజర్ టి పి ఆర్ సి కర్నూల్ వారు శిక్షణ ఇస్తూ ప్రభుత్వ శాఖల అధికారుల ఉమ్మడి కృషి ఎంతో అవసరము,స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో పేదరిక నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చిస్తుందనీ సదరు పథకాలకు అర్హులైన వారిని గుర్తించి ప్రయోజనం చేకూర్చే విధంగా గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించాలని మరియు 2030 నాటికి అన్ని స్థానిక ప్రభుత్వాలు సుస్థిరాభివృద్ధి ధ్యేయంగా పని చేసి అందుకు అనుగుణంగా గ్రామ మండల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐదో అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా

బత్తిన శివ ప్రసాదరావు నియామకం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ ఐదవ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బత్తిన శివ ప్రసాదరావును రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నియమించింది. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనను కోర్టు ఆవరణంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను న్యాయవాద వృత్తి ప్రాక్టీస్ కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ హైదరాబాద్ లో 1993 మార్చి 17న ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందన్నారు. దోర్నిపాడు మండలం రామచంద్రపురం గ్రామంలో తాను వ్యవసాయ కుటుంబంలో జన్మించానన్నారు. ఆళ్లగడ్డ కోర్టులో 1998 వ సంవత్సరం నుండి న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేస్తున్నానన్నారు. పలు రకాలైన సివిల్, క్రిమినల్ కేసులను వాదించానన్నారు. అలాగే ఆళ్లగడ్డ సబ్ జైల్ ప్యానల్ అడ్వకేట్‌గా 5సంవత్సరాలు సేవలందించానాన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తనను ఏపిపిగా నియమాకానికి సంపూర్ణ సహకారాలు అందించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు, తాలూకా టిడిపి యువ నాయకులు బార్గవ రామ్ నాయుడుకు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఇంతకాలం తనకు వృత్తిలో చేదోడు వాదోడుగా నిలిచిన మిత్రబృందం నకు కృతజ్ఞతలు తెలిపారు.

వందశాతం ఫలితాల సాధనకు కృషి చేయండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : త్వరలో జరగబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షల లో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయా లని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా డిఇఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న చదువులో వెనుకబడిన విద్యార్థులకు గుర్తించి వారికి ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి బాగా చదివించి మంచి ఫలితాలు వచ్చేలాగాచర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఒక మొక్కను నాటించి వాటిని సంరక్షిం చేలా ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా ఉన్నప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచి ఫలితాలు సాధిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలోహెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీలు హక్కులను తెలుసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మైనార్టీ సోదరులు తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వల్లి మరియు ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు నిజాముద్దీన్ పేర్కొన్నారు. పట్టణంలోని మౌళి వీధిలో బీరువాల భాషా స్వగృహంలో జాయింట్ యాక్షన్ కమిటీ, ఆవాజ్ కమిటీ సంయుక్తంగా జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మైనార్టీలకు కల్పించిన హక్కులపై ప్రతి మైనార్టీ సోదరులు కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ మైనార్టీ ప్రజల హక్కులను పరిరక్షించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రి, మసివుల్లా, అక్రమ్ హుస్సేన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు గౌస్ పీర్, షేర్ షా వలి, మెకానిక్ నూర్ భాషా, అబ్దుల్ ఖాదర్, బర్సాత్ బాబా తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, ఆస్తి పన్నులు, కులాయి పన్నులు, కాలి జాగా పన్నులు పుర ప్రజలందరూ సకాలంలో చెల్లించాలన్నారు.

పంటలకు బీమా గడువు పెంపు : ఏవో

విశాలాంధ్ర - బేతంచెర్ల : పట్టణంలోని రైతు సేవ కేంద్రం 2లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతులతో రబీలో పంటల బీమా గురించి చర్చించారు. రబీలో వరి పంటకు,మామిడికి పంటల భీమా ప్రీమియం చెల్లించడానికి ఈ నెల 31వ తేది వరకు సమయం ఉందని,రైతు సోదరులు ఏ5సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరికి ఎకరాకు రూ.126/-మామిడికి రూ.2250/- ఎకరాకు ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలిపారు. ఏఈవోలు మధు,మహమ్మద్, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు కళ్యాణి, షజియ పాల్గొన్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ పోలీసుల దాడి

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని గడ్డ మేకుల పల్లి గ్రామ పరిసర ప్రాంతాలలోని నాటు సారా బట్టీల పై ఎక్సైజ్ పోలీ సులు దాడి చేశారు. బనగానపల్లి, కోవెల

కుంట్ల ఎక్సై జ్ సీఐలు వర్ధనా దేవి, ప్రవీణ్ నాయక్, బనగానపల్లి ఎక్సైజ్ ఎస్ఐ కరుణాకర్ ఆధ్వర్యంలో నాటు సారా బట్టిపై దాడి చేసి 1000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు సిఐ వర్ధనా దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్, నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాముడు ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించా మని అన్నారు. నాటు సారా తయారుచేసిన, రవాణా చేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 19, డిసెంబర్ 2024

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న తహశీల్దార్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తహసీల్దార్ కక్ష సాధింపులకు గురి చేస్తున్నారని కుమ్మరి ఈరన్న అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఈరన్న విలేకరులతో మాట్లాడుతూ తన తల్లి కుమ్మరి శంకరమ్మ ఆమె సంపాదించిన ఆస్తిని సెప్టెంబర్ 17, 2020న తన భార్య కుమ్మరి శివలీల పేరిట రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. దీంతో తాను ఆ భూమిని సాగు చేసుకుంటున్నానని తెలిపారు. ఈ భూమిని తన భార్య శివలీల పేరు మీద ఆన్లైన్ చేయాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ సంవత్సరం నుంచి తిరుగుతూ ఉన్నానన్నారు. వీఆర్వో నరసన్న రాజకీయ నాయకుల మాటలు విని మమ్మలను రోజూ తిప్పుతూ మ్యూటేషన్ కట్టిస్తున్నారు తప్ప తమ భూమిని ఆన్లైన్, ఆర్ఓఆర్, అడంగల్‌లో నమోదు చెయ్యడం లేదని ఆరోపించారు. కార్యాలయానికి వస్తే వీఆర్వో తిట్టి పంపించడం జరుగుతుంది కానీ తన సమస్య మాత్రం పరిష్కరించడం లేదన్నారు. అన్ని కరెక్టుగానే ఉన్నాయి, పని చేయండని అడిగితే నీ దిక్కున్న చోట చెప్పుకోపో నేను చెయ్యను అని దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అలుసుగా తీసుకున్న తహసీల్దార్ శ్రీనాథ్ రైతులపై దయ లేకుండా నువ్వు ఆఫీసుకు రావద్దు, నేను చెయ్యను, ఆర్ఓఆర్ కేసులు తన వద్దకు తీసుకో రావద్దని అంటున్నారని తెలిపారు. తమ భూమి ఆర్ఓఆర్ కేసులో లేదని, అయినా తహశీల్దార్ ఆర్ఓఆర్ కేసు ఉందని అంటున్నారన్నారు. కలెక్టర్, సబ్ కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కోరారు.

తగ్గేదే.. లేదంటున్న కౌన్సిలర్లు

బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే వర్సెస్ కౌన్సిలర్లు

విశాలాంధ్ర-ఆదోని: బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే వర్సెస్ వైసీపీ కౌన్సిలర్లు సై అంటే, సై అంటూ ఒకరిపై ఒకరు ప్రశ్నోత్తారాలను సంధించకున్నారు. బుధవారం చైర్ పర్సన్ శాంత అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశం జరిగింది. రానున్న వేసవి కాలాన్నీ దృష్టి పెట్టుకొని మున్సిపల్ అధికారులు బసాపురం ఎస్ఎస్ ట్యాంక్‌లో పంపింగ్ ఎందుకు నిలిపి వేశారో, రాంజల నీటిని తాగేందుకు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి కోరారు. పట్టణంలో కుక్కలు ఎక్కడబడితే అక్కడ వున్నాయని, మున్సిపాలిటీలో దోమల ఫాగింగ్ మిషన్ లేకపోవడం దారుణమని అధికారులను ప్రశ్నించారు. ఆదోని మెడికల్ కళాశాలపై ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడి వుంటే బాగుండేదని, వైద్య కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యే స్పందించాలని కౌన్సిలర్ సందీప్‌రెడ్డి కోరారు. ఆదోనిలో క్రీడాకారులకు ఆట మైదానాలు లేవని, వున్న మున్సిపల్ మైదానాన్ని కుల సంఘాల సమావేశాలకు, బాణాల విక్రయాలకు ఇవ్వడం ఏమిటని కౌన్సిలర్ బాలాజీ ప్రశ్నించారు. పట్టణంలో ఎక్కడబడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, వ్యాపారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, సినిమా హీరోల ఫ్లెక్సీలను నిలిపివేయాలని కౌన్సిలర్ బాలాజీ అధికారులను కోరారు. పట్టణంలోని పార్కులను అభివృద్ధి చేయాలని కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని అరుంజ్యోతినగర్, ఖాని మోహల్లా, పింజర్‌వాడీ, పెద్దగేరి, జోకర్ ఘండ తదితర ప్రాంతాల నుండి వేలాది మంది ప్రజలు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వివేకా నంద కళాశాల ప్రక్కన మట్టి రోడ్డుకు అడ్డంగా వున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టా లని 7వ వార్డు కౌన్సిలర్ ఉస్మాన్‌బాష కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి ఎమ్మెల్యే, కమీషనర్, చైర్‌పర్సన్‌కు వినతి పత్రాలు అందజేశారు. వైసీపీ కౌన్సిలర్లు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, అధికారులపై పెత్తనం చెలాయించే వైసీపీ కౌన్సిలర్లు ఇంటి, కొళాయి పన్నులు చెల్లించకుండ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారథి విమర్శించారు. కౌన్సిల్‌లో పన్నులు పెండింగ్‌లో వున్న కౌన్సిలర్ల పేర్లను చదివి వినిపించి, అభివృద్ధిని అడ్డుకుంటున్న కౌన్సిలర్ల కాలర్లు పట్టుకొని ప్రశ్నించండి అంటూ చెప్పగానే ఒక్కసారిగా వైకాపా కౌన్సిలర్లు, ఎమ్మెల్యే మధ్య చర్చ రసాబసగా జరిగింది. ఇండోర్ స్టేడియం కోసం వచ్చిన రూ.9కోట్ల నిధులను వైసీపీ నాయకులు వెనక్కి వెళ్లేలా చేశారని, ఆదోనిలో బ్యానర్ల సంస్కృతి పోవాలని, పట్టణంలో ఆక్రమణలు ఖచ్చితంగా తొలగిస్తామని, మాస్టర్‌ప్లాన్ అమలుకు ప్రజలందరు సహకరించాలని, వైసీపీ కౌన్సిలర్లు కుర్చీల కోసం అభివృద్ధిని అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. కౌన్సిల్ సమావేశ డోర్లు వేయండయ్యా చర్చ అయ్యేంత వరకు ఎవ్వరూ బయటకు వెళ్లేది లేదని ఎమ్మెల్యే అనడంతో వైసీపీ కౌన్సిలర్లు మేమంతా సిద్ధమని చెప్పడంతో పోలీసులు కౌన్సిల్ సమావేశంలోకి వచ్చారు. అనంతరం వైస్‌చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లను కాలర్ పట్టుకోండని ఎమ్మెల్యే స్థాయిలో మాట్లాడడం సబబు కాదని ఖండించారు. కండువాలు మారిస్తే మీ వార్డులలో అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని వైకాపా కౌన్సిలర్లు విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆదోని అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తీసుకొచ్చారో ఎమ్మెల్యే చెప్పాలని వైస్‌చైర్మన్ కోరారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి పట్టణాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఖచ్చితంగా పాటుపడుతామని, స్వలాభం కోసం పెట్టుకొనే పనులను ఆమోదం తెలుపబోమని వైస్‌చైర్మన్ అన్నారు. బీజేపీ వాళ్లు చేసిన అవినీతిని ప్రశ్నించినందుకు తన భర్త రమేష్‌యాదవ్‌పై కక్షసాధింపు చేస్తున్నారని కౌన్సిలర్ పద్మ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ట్యాక్సులు పెండింగ్‌లో వుంటే తల దించుకొని బతకాలా ఏ చట్టంలో వుందని, మీ పార్టీలో అవినీతి చేసిన వారే లేరా అంటూ ఘాటుగా ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి లాగిన్ సరిదిద్దుకోవచ్చు : డీఈఓ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పరీక్షల విభాగం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 28 నుండి షెడ్యూలు చేయబడ్డాయని, ఆలస్య రుసుముతో 16 వరకు పొడిగించబడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సామెల్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి 31 తేదీ లేదా ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు నిర్వహించబడతాయి. అప్లికేషన్ అవసరమైన వివరాలతో సంబంధించిన దిద్దుపాట్లను చేయడానికి వారికి సంబంధించిన స్కూల్ లాగిన్ ఎంపిక ప్రారంభించబ డుతుందని, అన్ని పాఠశాల మేనేజ్మెంట్ హెడ్మాస్టర్ అందరికీ ఇందులో మూలంగా తెలియజేయడం జరిగింది పాఠశాల రికార్డులతో, విద్యార్థి ఏపీఏ ఆర్‌ఐడీలో నమోదు చేయబడిన అన్ని దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వారు తెలియజేశారు. ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో ఇంత వరకు ముందు తప్పులు చేసినా ప్రధానోపాధ్యాయులు ఈ నెల 19 నుండి స్కూలు లాగిన్‌లో ప్రారంభించబడి అప్లికేషన్ విద్యార్థులకు సంబంధిత వివరాలలో ఏవైనా సవరణలు ఉంటే వాటిని నవీకరించడానికి ఏదైతే ఎంపిక అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. 19వ తేదీ గురించి 23 వరకు మరియు విద్యార్థుల హాల్ టికెట్లను జారీ చేయడానికి తప్పులు లేని డేటాను అప్డేట్ చేయాలని తెలిపారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ నెల 30, 31 తేదీలలో కర్నూలులో జరిగే ఏఐవైఎఫ్ 16వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959 మే 3 న ఢిల్లీ మహానగరంలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు యువకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి , అధికారం చేపట్టి ఆరు నెలలు పూర్తయినా ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కర్నూలు నగరంలో జరిగే మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజక వర్గ కార్యదర్శి హనుమేష్, పట్టణ కార్యదర్శి విజయ్, నాయకులు అల్తాఫ్, నజీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిదంబర్ రెడ్డి మృతి తీరని లోటు

విశాలాంధ్ర-గూడూరు: పెంచికలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత చిదంబర్ రెడ్డి (56) అకాల మృతి పార్టీకి తీరని లోటు అని నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన చిదంబర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డి.విష్ణువర్ధన్ రెడ్డి పెంచికలపాడులో చిదంబర్ రెడ్డి పార్థీవదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిదంబర్ రెడ్డి కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. గూడురు మండల కన్వీనర్ జే సురేష్, పెంచికలపాడు ఎంపీటీసీ మదిలేటి, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

వృద్ధులకు స్వెటర్లు, మంకీ క్యాప్‌లు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు నగరంలో చలి తీవ్రత రోజురోజుకు అధికంగా అవుతున్న విషయం మనకు అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు చలి ప్రభావానికి గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్‌లో చలి తీవ్రత నుంచి రక్షణ కోసం పేద వృద్ధులకు ఆయన స్వెటర్లు, మంకీ క్యాప్ లను పంపిణీ చేశారు. సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు స్వెటర్లు ,మంకీ క్యాప్ లను పంపిణీ చేసినట్లు వివరించారు.

ఉత్తమ పోలీసు స్టేషన్ అవార్డు

విశాలాంధ్ర -ఆస్పరి: నేరాల నియంత్రణ, కేసుల నమోదు, ఛేదన, తక్షణ విచారణ, పరిశోధన, శిక్షలు పడేలా చూడడం, చట్టాల అమలు, తదితర 17 అంశాలలో పనితీరును బట్టి ఏటా పోలీసుశాఖ పోలీసు స్టేషన్లకు పాయింట్స్ కేటాయిస్తుంది. 2024 సంవత్సరానికి ఆస్పరి అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్ జిల్లాలో మొదటిస్థానం, రాష్ట్రస్థాయిలో సీ గేడ్ ర్యాంకు సాధించింది. చిత్తూరు జిల్లా, కే నగరం సర్కిల్ సీఐ హనుమంతప్ప, ఆస్పరి సీఐ మస్తాన్ వలి, కానిస్టేబుల్ ఆగస్టీన్, డ్రైవర్ గోవర్ధన్ సింగ్‌లు బుధవారం మంగళగిరిలోని ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సీఐ మస్తాన్ వలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఉత్తమ పోలీస్ స్టేషన్ ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మండల పరిధిలోనే చిన్నహెరాతూరు గ్రామ సమీపంలోని వంక దగ్గర డ్రమ్ములో శవాన్ని కుక్కి ఆటోలో తీసుకు వచ్చి పారి వేయడం జరిగింది. చిన్న క్లూ సహాయంతో అప్పటి సీఐ హనుమంతప్ప, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ అక్బర్ బాష, కానిస్టేబుల్ ఆగస్టీన్, డ్రైవర్ గోవర్ధన్ సింగ్‌లు 36 గంటల్లోని కేసును ఛేదించి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. అందుకుగాను అవార్డుతో రూ.40 వేలు నగదును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆస్పరి పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో అవార్డు రావడం సంతోషమన్నారు.

రీ సర్వేలు రైతుల సమక్షంలోనే నిర్వహించాలి

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలో నిర్వహించిన రీ సర్వేల గ్రామాలలో సమస్యలు అధికమయ్యాయని, రైతుల సమక్షంలో రీసర్వే నిర్వహించకపోవడమే ప్రధాన కారణమని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని తహశీల్దార్ రమాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ సమస్యలు అధికమయ్యాయన్నారు. గతంలో ఎటువంటి సర్వే కొలతలు లేకుండా రైతులు వారి పాసుబుక్ ఆధారంగా భూమి కొనుగోలు చేసి, సాగు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రీసర్వేలందు భూమి వారి రికార్డులకు అతీతంగా సాగులో ఉండడం వల్ల రైతులకు ప్రస్తుతం రిసర్వే నందు సమస్యలు అధికమయ్యాయన్నారు. సంబంధిత అధికారులు వీటిని దృష్టిలో ఉంచుకొని రిసర్వే నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రంగప్ప, నాగేంద్ర, వీఆర్ఏ చౌడప్ప, హుసేనాపురం మస్తాన్, కడమకుంట్ల సుధాకర్, లంకాయపల్లి ఏకాంత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర -గూడూరు: కార్మికుల సమస్యలు పరిష్కరించేదాగా పోరాటం ఆగదని మున్సిపల్ ఇంజనీర్ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత పది రోజులుగా సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె వేదికలో వంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొని వేతనాల పెంపు పట్ల నిర్లక్ష్య వహిస్తుందని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే వేతనం ఏమాత్రం సరిపోదని, కార్మికులకు వేతనాలు పెంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని సమ్మెలో వారు కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కాజా హుస్సేన్, అరవిందు, మధు, నాగరాజు, హుస్సేన్ కాజ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లింపులో జాప్యం చేయరాదు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగరపాలక సంస్థకు పన్నులు, అద్దె చెల్లింపుల విషయంలో జాప్యం చేయ రాదని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ మున్సిపల్ దుకాణదారులకు సూచించారు. బుధవారం సి.క్యాంపు రైతు బజార్ వద్దనున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి అదనపు కమిషనర్ పరిశీలించారు. పన్ను బకాయిలపై ఆరా తీశారు. ప్రియ నగర్, రామ్ నగర్, అన్నయ్య నగర్ ప్రాంతాల్లో వీఎల్టీ ధరకాస్తు ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐలు భార్గవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి- టీజీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సంకల్బాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కోరారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆయన హరిహర క్షేత్రంలో ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ హరిహర క్షేత్రాన్ని 30 సంవత్సరాల క్రితం బ్రాహ్మణుల సహకారంతో నిర్మించామని, అప్పటినుండి ఎంతో నియమ నిష్ఠలతో, పద్ధతుల ప్రకారం పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే గత 19 సంవత్సరాలుగా శ్రీవారికి బ్రహ్మోత్సవాలను కూడా నిర్వహిస్తున్నట్లు టీజీ వెంకటేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రారంభ ధ్వజారోహణ రోజు, అలాగే చివరి రోజైనా చక్రస్నానం జరిగే రోజు గరుడ పక్షి వచ్చి ఆలయం పైన ప్రదక్షిణ చేసి వెళుతుందన్నారు. ఈ దృశ్యం ప్రతి ఒక్కరు చూసి తరించాల్సిన విషయం అన్నారు. పది రోజులపాటు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో కర్నూలు నగర ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొని, దేవుని కృపకు పాత్రులు కావాలని టీజీ వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్ 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ.. ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను, డీఈవో శామ్యూల్ పాల్ ను కలసి బుధవారం కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో ఇంటి స్థలాలు లేని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ఇస్తామని సానుకూలంగా చెప్పడం జరిగింది. కలెక్టర్, డీఈఓ ను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జి నవీన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, మధు, సబ్ ఎడిటర్స్ మనోహర్, తుంబల్, జిల్లా నాయకులు, మంజునాథ్ యాదవ్, నాగప్రసాద్ యాదవ్, మల్లికార్జున, లక్ష్మన్న, రంగా, గంగాధర్, ఓర్వకల్లు ఇంతియాజ్, వీడియో జర్నలిస్టు సూరి, చంద్ర శేఖర్, ఫోటో జర్నలిస్టు రఫీ, శీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గజ్జహళ్లి ఆంజనేయ స్వామి భూమిపూజా

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని గజ్జ హళ్లిలో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి జీర్ణో దారణ, కొత్తగా నిర్మించే శిల దేవాలయ నిర్మాణం పనులు భూమి పూజ కార్యక్రమం గజ్జెహళ్లి తి మ్మరెడ్డి, గజ్జహళ్లి హనుమంత రెడ్డి, గజ్జహళ్లి విరు పాక్షి రెడ్డి వంశికులు గజ్జహళ్లితిమ్మారెడ్డి, సతీమణి గజ్జహళ్లి సావిత్రమ్మ, గజ్జెహళ్లి హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు, గజ్జెహళ్లి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులఆధ్వర్యంలో పురోహితులు జేకే నర్సింగాచార్, జెకె రాజీవ్ ఆచార్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసివేద మంత్రోచ్చారణలు పటిస్తూ గణపతి పూజ, గోపూజ గో ప్రదక్షణ,హెూమం, జైశ్రీరామ్, జై ఆంజనేయ, జై రామలక్ష్మణ జయ జయ ధ్వనుల మధ్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఘనంగా పూజలు నిర్వహించి ఆంజనేయ ఆలయం పై కప్పు గోడను గడ్డపారతో తిమ్మారెడ్డి, సావిత్రమ్మలు గోడలను కూలగొట్టి మట్టిని ఎత్తివేశారు. భక్తులకు ఆలయ ధర్మకర్త హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ గజ్జహళ్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు, వంశ పారంపర్య ధర్మకర్త గజ్జిహళ్లి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించి వందేళ్లు అయిందని దాని ఆలన పాలన తామే చూస్తున్నానని అన్నారు 1959లో తమ తాతగారైన గజ్జిహళ్లి తిమ్మారెడ్డిగారి కుమార్తె శంకరమ్మ లు మొదటిసారిగాఆంజనేయస్వామి ఆలయ జీర్ణోదారణ పనులు చేశారని అన్నారు. స్వామివారికి ప్రతినెల నూనె డబ్బా సరఫరా చేస్తున్నామని అలాగే 2015లో చెన్నకేశవ స్వామి ఆలయం నిర్మించామన్నారు. హనుమప్ప ఆలయాన్ని మూడు లక్షల రూపాయలతో ఆలయంలో సిసి వేశామని, కొత్త గేటు నిర్మించామని ఆలయం చుట్టూ ప్రహరీ గోడ కట్టించామని అన్నారు. శ్రీ పోతులింగేశ్వర స్వామి ఆలయ అభి వృద్ధికి కృషి చేశామని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నూతన శిలా కట్టడాన్ని తాము సొంత ఖర్చులతో, అందరి మద్దతుతో రెండవసారి ఆలయాన్ని కట్టిస్తున్నామని ఆలయ నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూమి పూజా కార్యక్రమంలో వంశ పారంపర్య ధర్మకర్తలు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, గజ్జెహళ్లి సావిత్రమ్మ, గజ్జహళ్లి హనుమంత రెడ్డి, గజ్జెహళ్లి శ్రీనివాసరెడ్డి, భక్తులు శివరామరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కృష్ణ సాగర్ రెడ్డి, రామ్ సాగర్ రెడ్డి, వరలక్ష్మి రెడ్డి, ఎం హనుమంత్ రెడ్డి, వెంకన్న గౌడ, పూజారి రామ, సోమి, కాళ్లప్పాచారి, రామలింగ పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ఆశయం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లయితే వాటిని పరిష్కరిస్తామని మండల ప్రత్యేక అధికారి నూకరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ రాజ్ ఫారెస్ట్ అధికారి రామచంద్రుడు, వీఆర్వో గిడ్డయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, మాజీ సర్పంచ్ రామాంజనేయులు,టిడిపి నాయకులు ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్ ,పుల్లయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు: మండలంలోని అమడగుంట్ల గ్రామంలో తహశీల్దార్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగింది. వ్యవసాయ శాఖ ఏడీఏ సాలురెడ్డి, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ తిరుపతయ్య తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డీటి కృష్ణమూర్తి, వీఆర్వోలు షేకన్న, మధు, సర్వేయర్లు రాఘవేంద్ర, సురేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- చిప్పగిరి: రైతుల శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యంగా రైతుల సమస్య పరిష్కార వేదిక గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని మండల ఇంచార్జ్ తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామమునందు గ్రామ రెవెన్యూ కార్యదర్శి కొండా పెద్దన్న ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, మండల సర్వేయర్ నారాయణ, రెవెన్యూ కార్యదర్శి వన్నూరు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం : గతంలో రైతుల ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కె.శ్రీనివాసులు, మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ ఖాసీం వలి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి మహేష్, ఆర్ఐ జెర్మియా, మండల సర్వేయర్ జర్మీయా, వీఆర్వో రఘు, కార్యదర్శి పెద్దారెడ్డి, టిడిపి నాయకులు వీర్ సబ్, బడేసాబ్ వలి, హనుమంతు, వలి, సర్వేయర్లు శేఖర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

10 మంది విద్యార్థులు డిబార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: మాస్ కాపింగ్ పాల్పడిన 16 మంది విద్యార్థులు విద్యార్థులను డిబార్ చేసినట్లు వైస్ ఛాన్సలర్ ఎన్‌టీకే నాయక్ బుధవారం తెలిపారు. రాయలసీమ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల సెమిస్టర్ పరీక్షలు మాస్ కాపింగ్ పాల్పడిన విద్యార్థులను డిబార్ చేసినట్టు ఆయన తెలిపారు.

బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునగాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఈ కో క్లబ్ యూనిట్ విద్యార్థులు కళాశాల ఆవరణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఆవరణంలో మూడు ఎకరాలలో బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కళాశాల మైదానంలో అందమైన పూల మొక్కలు, అరుదుగా కనిపించే మొక్కలను పెంచి వాటి సంరక్షణకు కృషి చేసి ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామన్నారు. పూర్వ విద్యార్థులు కళాశాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పవన్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను తీరుస్తాం

విశాలాంధ్రం-హొళగుంద: హొళగుంద పంచాయతీలోని ఈ బీసీ కాలనీ, అయోధ్య నగర్, బీసీ కాలనీ ఇతర కాలనీలో విద్యుత్ సమస్యను తీరుస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ అన్నారు. బుధవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని కాలనీలో విద్యుత్ స్తంభాలు పాతిపోయారని ఇప్పటివరకు విద్యుత్ తీగలు బిగించలేదని అందువల్ల గ్రామంలోని వివిధ కాలనీలో 50 స్తంభాలకు విద్యుత్ పరికరాలతో పాటు విద్యుత్ తీయగలను పంచాయతీ నిధుల ద్వారా కొనుగోలు చేసి బిగిస్తామని అన్నారు. గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ పాలకవర్గ సభ్యుల సహకారంతో గ్రామాభివృద్ధి చేపడుతున్నామని పంచాయతీ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని పేర్కొన్నారు. సంత మార్కెట్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి ట్యాంక్ నిర్మిస్తున్నా మని, ప్రజలుసద్ వినియోగం చేసుకోవాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 19, డిసెంబర్ 2024

మండల అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర – హెరాళగుండ: జిల్లాలో పూర్తిగా వెనకబడిన మండలం కి ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిటిసిలు మల్లికార్జున, శివన్న, సర్పంచులు మౌలాలి, కురువ చాముండేశ్వరి, సీనియర్ వైకాపా నాయకులు కోగిలతో శేషప్ప, ఈసా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర భూతుల పాపిరెడ్డిని బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. మండలంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం,మంచినీటి బోర్లు, పైప్ లైన్ నిర్మాణంతోపాటు అనేక అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధులను కేటాయించాలని కోరారు. మండలానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. మండలంలో గ్రామ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని హై స్కూల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వైకాపా నాయకులు ఎస్కే గిరి, మంజు నాయక్, మల్లయ్య, రఫీక్, రవి చంద్ర జడ్పీ చైర్మన్‌ను కలిసిన వారిలో ఉన్నారు

రూ.81.27 కోట్లతో మున్సిపల్ 2025-26వ ఆర్థిక బడ్జెట్ అంచనా

విశాలాంధ్ర- ఆదోని : మున్సిపల్ అధికారులు 2025-26వ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ. 81.27 కోట్లతో అంచనా వేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 2025-26 బడ్జెట్ అంచనా సమావేశం జరిగింది. సమావేశానికి కౌన్సిల్ సభ్యులతో పాటు ఎమ్మెల్యే పార్థసారధి హాజరయ్యారు. 2024-25వ సవరించిన బడ్జెట్ అంచనాలు, 2025-26వ బడ్జెట్ అంచనాలను ప్రవేశపెట్టారు. 2025-26వ సంవత్సరానికి గాను పురపాలక సంఘం ఆదాయం ప్రాపర్టీ ట్యాక్స్, షాపు రూముల బాడుగలు, వాటర్ ట్యాక్స్, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్, బర్త్ అండ్ డెత్ సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్ తదితర వసూళ్ల ద్వారా రూ. 37.18కోట్లు ఆదాయం, ఫిఫ్‌టీన్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ప్రభుత్వం ద్వారా రూ. 14.90 కోట్లు కాగా 2024-25వ ఆర్థిక సంవత్సర మిగులు బడ్జెట్ రూ.29.19 కోట్లతో అంచనా వేయగా ఖర్చులు పోను 2025-26వ సంవత్సరానికి గాను రూ.19.55 కోట్లు మిగులు బడ్జెట్‌తో రూ. 52.08 కోట్లు ఆదాయం వుంటుందని అంచనా వేయడం జరిగింది. సాధారణ ఖర్చులు, ఔట్ సోర్సింగ్ వర్కర్ల జీతాలు, కార్యాలయ పరిపాలన ఖర్చులు రూ. 31.44 కోట్లు కాగా రోడ్లు, డ్రైనేజీలు, కాంపౌండ్ వాల్స్, శానిటేషన్, ప్రభుత్వ పథకాలు తదితర ఖర్చులకు రూ. 30.28 కోట్లు, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి రూ. 19.55 కోట్ల మిగులు బడ్జెట్ వుంటుందని అంచనా వేశారు. 2025-26వ ఆర్థిక సంవత్సరం ఆదాయం రూ. 52.08 కోట్లు వుంటుందని అంచనా వేశారు. 2024-25వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూ.91.86 కోట్లతో బడ్జెట్ అంచనా వేయగా 2025-26వ ఆర్థిక సంవత్సరానికి రూ.81.27 కోట్లతో బడ్జెట్ అంచనా వేయడంతో దాదాపు రూ.10 కోట్ల మేర ఆదోని పురపాలక సంఘానికి ఆదాయం తగ్గిందని చెప్పవచ్చు.

మంత్రి బీసీని కలిసిన సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర – బనగానపల్లె : కోవెలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బూజుటి నారాయణరెడ్డి టిడిపి కార్యాలయంలో సాగునీటి సంఘం ఎన్నికల్లో నందవరం డిస్ట్రిబ్యూషన్ కమిటీ 3 ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ బిసి పంట కాలువల అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు అవసరమయ్యే సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ రెడ్డి, రంగారెడ్డి,చిన్న వెంకట సుబ్బారెడ్డి, జంపని శేషారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల వద్దకు రెవెన్యూ సేవలు

విశాలాంధ్ర – హెరాళగుండ: మండలంలోని ప్రజలు రెవెన్యూ సమస్యలు తీర్చడానికి ప్రజల వద్దకు వెళ్లి రెవెన్యూ సేవలు అందిస్తున్నామని తాసిల్దార్ సతీష్ అన్నారు. గజ్జెహళ్లిలో బుధవారం రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ సర్వే పనులు పూర్తి అయ్యాయని ఏమైనా తకరార్లు ఉంటే రెవెన్యూ సదస్సులో రైతుల ఫిర్యాదిస్తే సిబ్బంది ద్వారా విచారించి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడానికి సదస్సులు నిర్వహిస్తున్నామని గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ఇతర పనులను అక్కడికక్కడే రైతులకు ప్రజలకు అందిస్తున్నామని, భూములో ఉన్న రైతులు సరైన పత్రాలు అందిస్తే విచారించి వారికి హక్కుదారులకు చెందిన చూస్తామని పేర్కొన్నారు. సదస్సులో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, వీఆర్వోలు ప్రహల్లాద, లక్ష్మీ నారాయణ రెడ్డి, దామోదర్, టిడిపి నాయకులు గిరిమల్ల, పూజారి రామలింగ, డీలర్ బాబు సాబ్,రామ, సచివాలయం సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

కళాశాల మైదానంలో వసతుల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: పాతబస్తీలోని ఉస్మానియా కళాశాల మైదానంలో వసతుల కల్పనకు చర్యలు తీసు కుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం సంబంధింత కార్పొరేటర్లలతో కలిసి ఉస్మానియా కళాశాల మైదానాన్ని కమిషనర్ పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం మైదానంలో స్వచ్ఛత పనులు చేపట్టాలని, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని కార్పొరేటర్లు కోరారు. స్వచ్ఛత పనులు వెంటనే చేపడతామని, వసతుల కల్పన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యూనూస్, జుబేర్, పారిశుధ్య తనిఖీదారుడు జిలాని తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీకి కుర్చీలు వితరణ

విశాలాంధ్ర– కర్నూలు వైద్యశాల: విష్ణు సేన ఆర్గనైజేషన్ సభ్యులు బుధవారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని ఫోరెన్సిక్ విభాగానికి 20 కుర్చీలు, రెండు ఆఫీస్ టేబుల్ లు వితరణ చేయడం జరిగింది. వీటిని హెచ్ఓడి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుదీర్‌కు వారి విభాగంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ మరియు ఫోరెన్సిక్ విభాగపు అధిపతి లు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణు సేన నాయకులు మాట్లాడుతూ విష్ణు సేన ఆర్గనైజేషన్ సమాజ సేవలో ముందుంటుందని అవకాశమున్న మేరకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తుంటున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ విభాగపు డాక్టర్లు డా.నాగార్జున, డా, హరీష్, డా.సాహిల్ ల్యాబ్ టెక్నీషియన్ వేణు మరియు విష్ణు సేన నాయకులు రసూల్ ఖాన్ రామాంజనేయులు ఈ తాంధ్ర పాడు తెలుగు శేషన్న,కోడుమూరు ఐటిడిపి అధ్యక్షులు కృష్ణ కర్నూలు మండల తెలుగు యువత అధ్యక్షులు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికంలేని పల్లెలే లక్ష్యం కావాలి

విశాలాంధ్ర – చాగలమర్రి : ప్రతి ప్రభుత్వ అధికారికి పేదరికంలేని పల్లెలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం కావాలని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల, గ్రామ స్థాయి అధికారులకు,సచివాలయల సిబ్బంది కి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం తో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామంలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యంతోపాటు విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు తన పరిధిలో ప్రతి ఉద్యోగి కృషి చేస్తే పల్లెలు అభివృద్ధి వైపు పయనిస్తాయని అన్నారు.అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి తాహీర్‌హుసేన్, ఆరోగ్యవిస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఈ కొండారెడ్డి, పంచాయితీ కారదర్శులు, సచివాలయాల వెల్ఫేర్, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య సహాయకులు, విఆర్ఓలు, జీఎంఎస్‌కెలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడితే ఏదైనా సాధిస్తారు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : విద్యార్థులు కష్టపడితే ఏదైనా సాధిస్తారని, ఆ దిశగా ముందుకు వెళ్లాలని క్లస్టర్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. ఈనెల 21 నుండి 28 వరకు కాలికట్ లో జరగనున్న ఇంటర్ యూనివర్సిటీ పుట బాల్ టోర్నమెంట్‌కు వెళ్లే క్లస్టర్ యూనివర్సిటీ టీంకు వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు స్పోర్ట్స్ డ్రెస్సును బుధవారం అందజేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటున్న సమయంలో క్రీడలపై శ్రద్ధ పెడితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఫుట్ బాల్ ఆట అంటే శారీరక దృఢత్వంతో పాటు తెలివిగా ఆడాల్సిన ఆట అన్నారు. విజేతలుగా తిరిగి వస్తే మరింత ప్రోత్సహిస్తామన్నారు. కుల సచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 28 వరకు కేరళ రాష్ట్రం క్యాలికట్ యూనివర్సిటీలో జరగనున్న ఫుట్ బాల్ పోటీలకు 18 మంది సభ్యులు ఇద్దరు కోచ్ లు వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ పక్కిరయ్య లు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీల లోని ఆస్తుల పరిరక్షణ, జిల్లా స్థాయి సమావేశం, ఉపాధి హామీ పథకం అమలు, పల్లె పండుగ - రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, స్థానిక సంస్థల అధికారులు, తహశీల్దార్ లు ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు అన్నింటినీ ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. 2011లో ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామ పంచాయతీల్లో ఆస్తులకు సంబంధించి ఇన్వెంటరీ రిజిష్టర్లు (ఎ,బి,సి) కచ్చితంగా నిర్వహించాల్సి ఉందన్నారు.. ఆ మేరకు రిజిష్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని డిఎల్ పివో లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్లు నిర్వహిస్తున్నామని, అప్డేట్ చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు..రెండు వారాల్లోపు రిజిష్టర్ లను పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని కలెక్టర్ డిఎల్ పీవోలను ఆదేశించారు. ఈ అంశాన్ని డిపిఓ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ ఆస్తులపై పంచాయతీ సెక్రటరీకి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు భూముల స్థితిగతులపై వెబ్ ల్యాండ్‌లో పరిశీలించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆక్రమణలకు గురి కాకుండా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి అయినప్పుడు పంచాయతీ సెక్రటరీ వెంటనే నోటీసు ఇవ్వాలని, సంబంధిత తహశీల్దార్ కూడా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు సహకారం తీసుకొని ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో స్మశాన భూములు, ఇరిగేషన్ కెనాల్స్ కూడా ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులు ఏవైనా ఉంటే సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం డిఎల్పిలు, ఈఓఆర్డిలతో మాట్లాడి గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ ఆస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం చేయాలని ఎంపిడిఓలకు చెప్పినప్పటికీ, ఇంతవరకు 48 సచివాలయాల్లో సర్వే ఇంకా ఎందుకు మొదలు కా సంబంధిత ఎంపీడీవోలపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆదోనిలో 9, గోనెగండ్లలో 4, కొసిగిలో 2, కౌతళంలో 2, పెద్దకడుబూరులో 12, ఎమ్మిగనూరులో 7, కృష్ణగిరిలో 1, నందవరంలో 3, మంత్రాలయంలోని 4 సచివాలయాల్లో ఎంఎస్ఎంఈ సర్వే మొదలు కాలేదని, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.. ఫిబ్రవరి 1వ తేది నాటికి ఎంఎస్ఎంఈ సర్వేను కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వేకు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే జిల్లా పరిషత్ సీఈఓ, పరిశ్రమల శాఖ జీఎం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.హుస్సేన్ పీరా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ చంద్రారెడ్డి, గనుల శాఖ అధికారి రావిచంద్, డిపిఓ భాస్కర్, జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూటీఎఫ్ మోడల్ పేపర్స్ వితరణ

విశాలాంధ్ర – కోడుమూరు : మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ సహకారంతో జీవీఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి వంద మంది విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్లను అందజేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక జివిఆర్ పాఠశాల హెచ్ఎం బి తైమురు భాష ఆధ్వర్యంలో జరిగిన మోడల్ పేపర్స్ పంపిణీ కార్యక్రమంలో కేడిసి చైర్మన్ డాక్టర్ షాకీర్,కేడిసి సభ్యులు హాజరై విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తైమూర్ భాష మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ద్వారా బాగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ పాటీ తెలుగు పాఠశాల సహాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కొరకు అభ్యర్థించిన వెంటనే మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ స్పందించి రు.7500 స్టడీ మెటీరియల్ కొరకు ఇచ్చినందుకు పాఠశాల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.కేడిసి చైర్మన్ డాక్టర్ షాకీర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఎప్పటికప్పుడు చదువుతూ మంచి ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కోడుమూరు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 560 మార్కులు సాధించే విద్యార్థులకు రూ.5016లు పారితోషికాన్ని ఇస్తామని ప్రకటించారు.పాఠశాల సిబ్బంది మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ కోడుమూరు డెవలప్మెంట్ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రుడు, ఇస్మాయిల్, ఉషాకిరణ్, పాఠశాల సిబ్బంది గాజుల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పరిశీలించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ మెన్‌లో మొదటి సెమిస్టర్ పరీక్ష రాసే విద్యార్థుల పరీక్షా పేపర్ ను పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ పాల్పడకుండా చూడాలని, ఫిజికల్ ఛాలెంజ్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఇన్విజిలేటర్లకు వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ సూచించారు.

గ్రామాల అభివృద్ధిపై బాధ్యతగా పని చేయాలి

విశాలాంధ్ర -క్రిష్ణగిరి: గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతగా పనిచేయాలని పత్తికొండ డీఎల్‌పిఓ వీరభద్రప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ కుమార్ అధ్యక్షతన నాలుగు రోజులు సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలు అభివృద్ధి చెందాలని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులకు గ్రామ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ పరిశుభ్రత, ఆరోగ్యవంతమైన గ్రామం, సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీరు సమృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, సామాజిక భద్రత, స్వయం సమృద్ధి సుపరిపాలన తదితర వాటిపై దృష్టి పెట్టాలన్నారు. మండలంలో అన్ని శాఖల అధికారులు గ్రామాలు అభివృద్ధి పథంలో చైతన్యవంతం కావడానికి తప్పకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఇవ్వాలి లచ్చప్ప ఏవో రామస్వామి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – చాగలమర్రి: భూసమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కలుగోట్లపల్లె గ్రామంలో సర్పంచ్ దస్తగిరి రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు..ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలపై గ్రామ సభల్లో రైతుల నుంచి అందుతున్న అర్జీలు అన్నింటిని పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విఆర్ ఓలు ప్రసాద్, శిఖామణి, సుబ్బరాయుడు, పద్మశేఖర్, సర్వేయర్ ప్రకాష్, టిడిపి నాయకులు శివరామిరెడ్డి, బాలిరెడ్డి పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్స్ దేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – డోన్ రూరల్: రైల్వే పెన్షనర్స్‌దేను జయప్రదం చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ జోనల్ ప్రెసిడెంట్ మరియు డివిజనల్ సెక్రటరీ రంగస్వామి తెలిపారు. గురువారం రైల్వే పెన్షనర్స్ దేను స్థానిక మర్రి రాఘవయ్య భవన్ నందు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ సమస్యలను వాటి పరిష్కారాలను చర్చించుకుని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని రంగస్వామి తెలిపారు. ఈ సమావేశంలో ఎంతోమంది ప్రముఖులు పాల్గొని, తమ ఉపన్యాసాల్లో పెన్షనర్స్‌కు రావలసిన అన్ని సదుపాయాలను చర్చిస్తారని తెలిపారు. రైల్వే శాఖలో ఉద్యోగం చేసి, పదవి విరమణ పొందిన వారు ప్రతి ఒక్కరు ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అర్జీలను పరిష్కరించి, పరిష్కారం చేస్తాం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణ పరిధిలోని సౌదర్దిన్నే గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సు నిర్వహించేది అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామనిఆయన తెలిపారు.ఈ సదస్సులను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, సర్వేర్ వీరన్న, వీఆర్వో మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉపకారగారం తనిఖీ

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని ఉపకారాగా రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ జైలు లోని ముద్దాయిల కేసుల వివరాలను సబ్ జైలు ఇన్చార్జి సూపరిండెంట్ సుబ్బయ్యను అడిగి తెలుసుకున్నారు. జైలులోని వసతి సౌకర్యాలతో పాటు 70 సంవత్సరాలు పైబడిన వారు ఎంతమంది ఉన్నారు అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. సరైన వైద్య సదుపాయాలు అందుతున్నాయా అని ముద్దాయిలను అడిగారు. వంటగదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్, సబ్ జైలు వైద్యులు నాగమస్తాన్, సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఏకాగ్రతను తాడాసనం పెంచుతుంది

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: తాడాసనం ఏకాగ్రతను పెంచుతుందని పిఈటి పుల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఏకాగ్రతను పెంచేందుకు తాడాసనం చాలా ముఖ్యమైన తాడు అనే పదానికి సంస్కృతంలో పర్వం అని అర్థం అని, తాడాసనం వేయడానికి ముందుగా పాదాలు ఒకదానితో ఒకటి తాగిస్తూ నిల్చుండి మోకాళ్ల నుంచి ఇతర భాగం వరకు అన్ని కండరాలను స్టిఫ్‌గా ఉంచుకోవాలన్నారు. ఇప్పుడు నెమ్మదిగా గాలిపించుకుంటూ రెండు చేతులు పైకి లేపి జోడించి అరచేతులు ఆకాశం వైపు ఉండేటట్లు నెమ్మదిగా వీళ్ళపై కదలకుండా నిలబడాలన్నారు. ఈ స్థితిని 10: 12సార్లు శ్వాస తీసుకుని నెమ్మదిగా గాలి వదులుతూ, యదార్థ స్థానానికి రావాలన్నారు. తర్వాత కాలు దూరంగా చేసి నెమ్మదిగా విశ్రాంతి తీసుకోవాలని పీఈటీ పుల్లయ్య కోరారు. తద్వారా తాడాసనం తో పాటు భిన్నమైన ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలకు పెరుగుదలకు సహాయపడుతుంది. నాడి వ్యవస్థను బలోపేతలను చూస్తుంది. ఏకాగ్రతతో పాటు దారాల శక్తి పెరుగుతుంది మానేసిక స్థిరత్వం వస్తుంది. చీల మండలాలు, మోకాలు సర్జరీ అయినవాళ్లకు తాడాసనం చాలా ఉపయోగ పడుతుందని పీఈటి పుల్లయ్య తెలిపారు.

ముగిసిన శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర– కోవెలకుంట్ల: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్‌డి ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో రెండు రోజులు గా శిక్షణా కార్యక్రమం నిర్వహించి నగ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమం బుధవారం సాయంత్రం ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఏపీఎంశేఖర్, హెల్త్ సూపర్వైజర్ మునిస్వామి, ఐసిడిసి సూపర్వైజర్ చంద్రమ్మ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీజీపీ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర – బ్యూరో కర్నూలు : డిసెంబరు 14న జిల్లాలో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధిక కేసులను పరిష్కరించిన జిల్లాగా కర్నూలు జిల్లా పోలీసుశాఖ మొదటి స్థానంలో నిలిచిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ బుధవారం తెలిపారు. లోక్ అదాలత్‌లో 7,913 కేసులను పరిష్కరించుటలో క్రియాశీలకంగా పని చేసిన జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కర్నూలు త్రీ టౌన్ కానిస్టేబుల్ జాన్సన్, కర్నూలు తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకా తిరుమలరావు ఈ రోజు డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనలలో లోక్ అదాలత్ లో పరిష్కారానికి అర్హత కలిగిన కేసులను ముందుగా గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదిదారులు మరియు కక్షిదారుల మధ్య సమన్వయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో చక్కని ప్రణాళితో పని చేసామన్నారు. న్యాయస్థానాల విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు, స్వల్ప వివాదాలు, క్షణికావేశం పై నమోదైన కేసుల్లో ఇరు వర్గాలను డిసెంబరు 14న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు ప్రవేశ పెట్టడంతో, న్యాయస్థానం ముందు హాజరై, ఇరువర్గాలు రాజీ పడినట్లుగా వెల్లడించడంతో 7,913 కేసులను పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మెగా లోక్ అదాలత్లో 17,138 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో కర్నూలు జిల్లా పోలీసులు 7,913 కేసులను డిస్పోజ్ చేసి, రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచారని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రథమ స్థానంలో కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానంలో విజయనగరం జిల్లా, తృతీయ స్థానంలో కృష్ణా జిల్లాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో సిఐడి అడిషనల్ డిజి డా.రవి శంకర్ అయ్యాన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజి సీహెచ్ శ్రీకాంత్, ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, రైల్వే స్పోర్ట్స్ కేవి మోహనరావు పలువురు ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.